నగల షాపులో చోరీ

వెంగళరావునగర్, మే 15 : కస్టమర్ లా వచ్చిన ఓ మహిళ నగల షాపులో బంగారు చెవిపోగుల్ని కాజేసిన ఘటన ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అమీర్ పేట్‌లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం అమీర్ పేట్ ధరమ్ కరమ్ రోడ్డులో నివాసం ఉండే కమల్ రాజ్ పురోహిత్‌కు అమీర్ పేట్ కనకదుర్గా దేవాలయం సమీపంలో శ్రీ నవదుర్గా జ్యువెల్లరీ షాప్ ఉంది. బుధవారం మధ్యాహ్నం సమయంలో బంగారు ఆభరణాలు కొనుగోలు చేసే కస్టమర్ లా ఓ మహిళ వచ్చింది. బంగారు చెవిపోగులు కింద పడినట్లు నటించి జేబులో వేసుకుంది. రాత్రి స్టాక్ చూసుకునే క్రమంలో 3.06 గ్రాముల బంగారు చెవిపోగులు కనిపించలేదు. సీసీ కెమెరాలను పరిశీలించగా మహిళ చోరీ చేసిన దృశ్యాలు రికార్డయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పాకిస్థాన్‌కు టర్కీ మద్దతు అనైతికం

హిమాయత్ నగర్ ,మే15: పాకిస్థాన్‌కు టర్కీ మద్దతు ఇవ్వడం అనైతికమని స్వదేశీ జాగరణ మంచ్ ప్రాంత ప్రచార ప్రముఖ్ కేశవ్ సోని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. న్యాటో సభ్య దేశమైన టర్కీ లౌకిక ప్రజాస్వామ్య దేశంగా ఉంటూ భారతదేశానికి వ్యతిరేకం గా ఉగ్రవాదానికి అండగా నిలువడం సరికాదన్నారు. ఉగ్ర వాదులకు మద్దతుగా నిలుస్తున్న పాకిస్థాన్‌తో టర్కీ వ్యూహాత్మక రక్షణ భాగస్వామ్యంను పెంచుకుంటూ సాంకేతిక సైనిక మద్దతుగా కొనసాగించడం వల్ల ప్రపంచశాంతికి పెను సవాలుగా మారిందని ఆరోపించారు. భారత్ విమాన యాన, పర్యాటక రంగ సంబం ధాలను టర్కీతో ఉపసంహరించుకోవాలని కోరారు.

కుప్పకూలిన భారీ వృక్షం

హిమాయత్ నగర్ ,మే15: గాలి దూమారం బీభత్సం సృష్టించడంతో గురువారం తెల్లవారు జామున విఠల్ వాడి చౌరస్తా వద్ద ఉన్న ఓ భారీ వృక్షం కుప్పకూలింది. దీంతో సుమారు రెండు గంటల పాటు విద్యుత్ కు అంతరాయం ఏర్ప డింది. ప్రమాదం జరిగిన సమయంలో వాహనదారులు, ప్రజలు రాకపోకలకు సాగించలేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న జీహెచ్ఎంసీ డీఆర్ఎఫ్ సిబ్బంది రోడ్డు మధ్యలో కూలిన చెట్టును తొలగించారు.

అభివృద్ధిపై దృష్టి పెట్టండి

జూబ్లీహిల్స్,మే 15: రహమత్ నగర్ డివిజన్ అభివృద్ధిపై అధికారులు దృష్టి సారించాలని కార్పొరేటర్ సీఎన్ రెడ్డి కోరారు. గురువారం యూసుఫ్‌గూడలోని జీహెచ్ ఎం సీ కార్యాలయంలో డీ సీ జాకియా సుల్తానా అధ్యక్షతన అధికారులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ రాజ్ కుమార్, డీ పీ ఓ వెంకట కిషన్ రావు, ఏ ఎం సీ బాల్ రాజ్, శానిటేషన్ సూపర్‌వైజర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డును ఆక్రమించి షెడ్డు నిర్మాణం

- నవ నిర్మాణనగర్ కాలనీలో ప్రభుత్వ స్థలం ఆక్రమణ
- క్వార్టర్స్‌లోని నివాసితుల మధ్య వివాదం
- రెండ్రోజుల్లో తొలగించాలని తహసీల్దార్ ఆదేశం

నవ నిర్మాణనగర్ కాలనీ వెనకాల సీఎం క్వార్టర్స్‌లో రోడ్డును ఆక్రమించి నిర్మించిన షెడ్డు

బంజారాహిల్స్,మే 15: ఏపీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నివాసంలో పనిచేస్తున్న వ్యక్తుల కోసం కేటాయించిన క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న ఓ వ్యక్తి తన ఇంటి ఎదుట షెడ్డు వేసి స్థలాన్ని ఆక్రమించడం వివాదాస్పదంగా మారింది. వివరాల్లోకి వెళ్తే.. షేక్‌పేట మండల పరిధిలోని సర్వే నంబర్ 403 పరిధిలోకి వచ్చే నవ నిర్మాణనగర్ కాలనీ వెనకాల సుమారు 2వేల గజాల ప్రభుత్వ స్థలం ఉంది. ఈ స్థలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు పనిచేసిన ప్పుడు ఆయన ఇంట్లో పనిచేస్తున్న పనిమనుషులు, సెక్యూరిటీ సిబ్బంది నివాసం కోసం క్వార్టర్స్ నిర్మించారు. 50 గజాల చొప్పున ప్లాట్లుగా తయారు చేసి ఇండ్లు కట్టించి ఇచ్చారు. కొన్నాళ్ల తర్వాత ప్రత్యేక జీవో ద్వారా ఆరుగురికి పట్టాలు ఇవ్వగా మరో 6 ప్లాట్లు ఖాళీగా ఉన్నాయి. తాత్కాలిక పద్ధతిలో చంద్రబాబు ఇంట్లో పనిచేస్తున్న దోభీ, తోటమాలి లాంటి వాళ్లు ఖాళీ ప్లాట్స్‌లో ఉంటారు. ఇదిలా ఉండగా ప్లాట్ నంబర్ 1లో పట్టా లేకుండా నివాసం ఉంటున్న సీహెచ్ మూర్తి అనే దోభీ తన క్వార్టర్స్ ముందు ఉన్న రోడ్డును ఆక్రమించాడు. సుమారు 20 గజాల స్థలాన్ని ఆక్రమించుకుని ముందుకు రావడంతో రోడ్డు కుచించుకుపోయింది. దీంతో వీధిలో చివరన ఉన్న వారికి దారి ఇరుకుగా మారడంతో కొన్ని నెలలుగా గొడవలు జరుగుతున్నాయి. ఇటీవల జలమండలి నుంచి సీవరేజ్ లైన్,మంచినీటి లైన్ మంజూరవ్వడంతో పాటు జీహెచ్ఎంసీ నుంచి రోడ్డు మంజూరైన మూర్తి ఇంటి ముందు ఉన్న షెడ్డు కారణంగా పనులు ముందుకు సాగలేదు. దీంతో క్వార్టర్స్‌లోని వారంతా ఇరు వర్గాలుగా చీలిపోయి గొడవ పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి పట్టా లేకుండా క్వార్టర్స్‌లో నివాసం ఉండడంతో పాటు సీవరేజ్ లైన్‌కు అడ్డుగా ఉన్న షెడ్డును తొలగించాలంటూ స్థానికులు జిల్లా కలెక్టర్‌తో పాటు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేశారు. దీంతో రంగంలోకి దిగిన షేక్‌పేట మండల తహసీల్దార్ అనితారెడ్డి క్వార్టర్స్ వద్దకు వచ్చి పరిశీలన చేశారు. అక్కడున్న వారివద్ద పట్టాలు పరిశీలించడంతో పాటు పట్టాలు లేకుండా ఉంటూ రోడ్డు ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో నిర్మించిన క్వార్టర్స్ ముందు ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన కూల్చివేస్తామని, నిర్మాణాలు తొలగించేందుకు రెండ్రోజుల సమయం ఇస్తున్నామని తహసీల్దార్ హెచ్చరించారు. ఇదిలా ఉండగా పట్టాలు లేకుండానే కొంతమంది ఇక్కడ తిష్టవేసి బోగస్ పత్రాలతో ఖరీదైన ప్రభుత్వ స్థలాన్ని కాజేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. ఈ వ్యవహారంపై లోతుగా విచారణ చేస్తే మరిన్ని విషయాలు బయటకు వస్తాయని స్థానికులు తెలిపారు.

వివరాలు తెలుసుకుంటున్న తహసీల్దార్ అనితారెడ్డి

ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించవచ్చు

హెల్త్ సెంటర్ ను ప్రారంభిస్తున్న వీసీ రాజిరెడ్డి తదితరులు

వ్యవసాయ యూనివర్సిటీ మే 15: ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించవచ్చు అని కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ దండ రాజిరెడ్డి అన్నారు. గురువారం రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాలలో ఏర్పాటుచేసిన వైద్య కేంద్ర ప్రారంభానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యాన విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు, డాక్టర్ విద్యార్థులకు అందుబాటులో ఉందన్నారు. విశ్వవిద్యాలయంలో విద్యార్థుల ఆరోగ్యం కోసం కావాల్సిన సకల మౌలిక సదుపాయాలు కల్పించేందుకు వర్సిటీ సిద్ధంగా ఉందని తెలిపారు. విద్యార్థులు ఎట్టి పరిస్థితిలోనూ ఒత్తిడికి గురి కావద్దని అన్నారు. ప్రత్యేకించి ఉద్యాన విద్యలో పర్యావరణంతో మమేకమై పనిచేయడం వల్ల ఒత్తిడి ఉండే అవకాశాలు చాలా తక్కువ అని గుర్తు చేశారు. స్వచ్ఛమైన గాలి వాతావరణంతోనే ఆరోగ్యం ముడిపడి ఉందని తెలిపారు. ప్రతి వ్యక్తి తాను పీల్చుకుంటున్న ఆక్సిజన్‌కు సమానమైన విడుదల ఆక్సిజన్‌ను విడుదల చేసే మొక్కలను విరివిగా నాటాలని పిలుపునిచ్చారు. వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ భగవాన్, విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ జే. చీనా, రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల అసోసియేటెడ్ డీన్ డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ వీరాంజనేయులు, మోజర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య, విద్యార్థులు పాల్గొన్నారు

18న కథానికల పోటీల విజేతలకు పురస్కారాలు

హిమాయత్ నగర్,మే15: తెలుగు కథానిక రచయితలు, రచయితుల్లో నైపుణ్యానికి వెలికి తీసేందుకు ఇటీవల నిర్వహించిన కథానికల పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి ఈ నెల 18న అబిడ్స్ లోని తెలంగాణ సారస్వత పరిషత్ కళా మందిరంలో పురస్కారాల ప్రదానో త్సవ సభ నిర్వహిస్తున్నట్లు భూపతి చంద్ర స్మారక కథానికల పోటీల సంస్థ అధ్యక్షుడు ఎమ్.ఎల్. కాంతారావు గురువారం ఒక ప్రకట నలో తెలిపారు. ఈ పోటీలకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి వందలాది కథలు వచ్చాయని, ఇందుల్లో నుంచి ఎంపిక చేసిన కథల వివరాలను ప్రటిస్తు న్నామని తెలిపారు. ప్రథమ బహుమతి చాగంటి ప్రసాద్ –తీరని రుణం, ద్వితీయ బహుమతి ఉప్పలూరి మధుపత్ర శైలజ– అనుకోని అతిథి, తృతీయ బహుమతి కొండి మల్లారెడ్డి – కర్రెకోడి వంటి కథానికలతో పాటు ఐదు ప్రోత్సాహక బహుమతులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సంపాదకులు రామచంద్ర మూర్తి, సినీ దర్శకుడు నరసింగరావు, ప్రొఫెసర్ మన్నవ సత్యనారాయణ హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు.

విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

కంప్యూటర్ సమ్మర్ క్యాంప్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

మైలార్‌దేవ్‌పల్లి, మే 15: విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు ఉత్తమ శిక్షణ తీసుకోవడం ఎంతో అవసరమని నవయువ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని భావన బుషి కాలనీలోని శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనంలో నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంప్యూటర్ సమ్మర్ క్యాంపు విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యాలపై ఆసక్తిని పెంచుతుందన్నారు. ప్రాజెక్టర్ ఆధారిత క్లాసులతో, విజువల్ ప్రజెంటేషన్‌ల సహాయంతో విద్యార్థులకు కంప్యూటర్ బేసిక్ నుంచి మధ్యస్థ స్థాయి వరకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. పిల్లల ప్రతిభను వెలికి తీసేందుకు వీరి సేవలు ఎంతో మేలుకొలుపుగా ఉన్నాయన్నారు. విద్యార్థులు టీచర్ల బోధన పద్ధతులపై సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రతి రోజు ఉత్సాహంగా తరగతులకు హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గోంత్యాల శ్రీనివాస్, రాజ్యలక్ష్మి, అడికే శ్రావణి, అశ్విత, ఐశ్వర్య, అంకం భార్గవి, కూడికల రుషికేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

కత్తితో బెదిరింపులు

బంజారాహిల్స్,మే 15: కేసు వెనక్కి తీసుకోకుంటే అంతుచూస్తానంటూ కత్తితో బెదిరించిన వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. వివరాల్లోకి వెళ్తే..బంజారాహిల్స్ రోడ్ నెం 12లోని సయ్యద్‌నగర్‌లో నివాసం ఉంటున్న షేక్ అలీ అనే యువకుడు ప్లంబర్‌గా పనిచేస్తుంటాడు. అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న ఖదీర్ అహ్మద్ అనే వ్యక్తిపై గతంలో షేక్ అలీ బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు పెట్టాడు. ఆ కేసును వెనక్కి తీసుకోవాలని ఈనెల 7న అలీ ఇంటికి వచ్చి అడిగాడు. తాను కేసు వెనక్కి తీసుకోను అని చెప్పగా ఆగ్రహానికి గురైన ఖదీర్ అహ్మద్ కత్తి చూపించి అంతు చూస్తానంటూ దుర్భాషలాడాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో బంజారాహిల్స్ పోలీసులు ఖధీర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కార్మికులకు క్యాన్సర్‌పై అవగాహన

అవగాహన సదస్సులో పాల్గొన్న నాయకులు

మణికొండ, మే 15 : మణికొండ మున్సిపల్ కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోందని మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ నరేందర్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని పంచవటి కాలనీలో ప్రభుత్వ అధికారులతో కలిసి భారత్ వికాస్ పరిషత్ మణికొండ జిజియా భాయ్ శాఖ తరపున, మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు, సుమారు 500 మంది మునిసిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులకు క్యాన్సర్‌పై అవగాహన సదస్సును, అనీమియా ముక్తుభారత్ క్యాంప్ నిర్వహించారు. భారత వికాస్ పరిషత్ డాక్టర్ గీతా నాగశ్రీ అంకాలజిస్ట్ రీజినల్ మహిళా ప్రముక్, ప్రాంత ఉపాధ్యక్షులు డాక్టర్ రఘు సతీశ్ కుమార్ హాజరై పలు ఆరోగ్య చిట్కాలను కార్మికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ , వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, బీజేపీ అధ్యక్షుడు రవి కాంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం దూళిపాల, నాయకులు బీరప్ప, సిద్ధప్ప, నరేశ్‌తదితరులు పాల్గొన్నారు.

చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ జలమయం

జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మైలార్‌దేవ్‌పల్లి, మే 15: చిన్నపాటి వర్షానికే రోడ్లు పూర్తిగా జలమయమై ఇళ్లల్లోని నీరు వచ్చి చేరుతుందని చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి అన్నారు. అత్తాపూర్ డివిజన్‌లోని శివాజీనగర్, నందిముస్లాయిగూడ, సాయిబాబాగుడి చౌరస్తా తదితర ప్రాంతాల్లో వర్షాలకు ప్రజలు పడుతున్న ఇబ్బందులను గురువారం జోనల్ కమిషనర్‌ను కలిసి వివరించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షం పడ్డప్పుడల్లా రోడ్లన్నీ నిండి ఎటు పోనీ పరిస్థితి ఏర్పడుతుందన్నారు. శివాజీనగర్ దగ్గర వాటర్ వెళ్లడానికి పైపులు చిన్నగా ఉన్నందున ఓపెన్ మ్యాన్‌హోల్స్ సరిగ్గా లేనందున ఈ సమస్య ఉత్పన్నమవుతుందన్నారు. నందిముస్లాయిగూడ సాయిబాబాగుడి ముందు చౌరస్తా వద్ద కూడా వర్షం నీళ్లతో మెయిన్ రోడ్డు పూర్తిగా నిండి వాహనాలకు, ప్రజలకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. వెంటనే శివాజీనగర్, సాయిబాబాగుడి ముందు నుంచి మూసీ వరకు వర్షపు నీరు లోనికి వెళ్లే విధంగా పెద్ద పైపులైన్‌లను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మోంద్ర కొమురయ్య, కౌన్సిల్ సభ్యులు సాబాద విజయ్‌కుమార్, అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు సులిగే వెంకటేశ్, సీనియర్ నాయకులు పుస్తకాల అశోక్, బర్ల మల్లారెడ్డి, హరినాథ్ పాల్గొన్నారు.

వర్మీ కంపోస్టుతో పంటలకు మేలు

వర్మీ కంపోస్టు తయారీపై మాట్లాడుతున్న డాక్టర్ సుధాకర్

వ్యవసాయ యూనివర్సిటీ మే 15 వర్మీ కంపోస్ట్ ఎరువులతో పంటలకు ఎంతో మేలు జరుగుతుందని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం అసోసియేట్ ఆర్ సుధాకర్ సూచించారు. గురువారం వర్మీ కంపోస్ట్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వర్మీ కంపోస్టు కావలసిన వాటిని అందుబాటులో ఉండి సహజ సిద్ధంగా కుళ్లే స్వభావం గల పంట వ్యర్థాలను ఆకులను అందుకు అనుగుణంగా వానపాములను తదితర వాటి ద్వారా మనమే వర్మీ కంపోస్టును తయారు చేసుకొని వివిధ పంటలకు పిచికారి చేయడం వల్ల ఆరోగ్యకరమైన పంటలు అధిక లాభాలు పొంద వచ్చని ఆయన సూచించారు . వర్మీ కంపోస్టు తయారీపై మెలకువపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రైతుకు ఈ ఖరీఫ్ సీజన్ నుంచి ఇప్పటికైనా సేంద్రియ ఎరువుల వాడకం, సమీపంలో గల చెరువు కుంటలలో ఒండ్రు మట్టి ఎరువులు, ఆకులు, అలాలు, తదితర వాటి వల్ల తక్కువ ఖర్చులతో సేంద్రియ ఎరువులు తయారు చేసుకోవచ్చని ఆయన సూచించారు. సేంద్రియ ఎరువుల వాడకం వల్ల అనేక లాభాలు ఉన్నాయని, ఆరోగ్యకరమైన పంటలు ధాన్యం శ్రేష్టమైన పొందవచ్చు అన్నారు. రసాయన ఎరువుల వల్ల నేల ఆరోగ్యం క్షీణించడంతోపాటు, ప్రజలు అనారోగ్యాల బారిన పడే అవకాశాలు ఉన్నాయన్నారు. సేంద్రియ ఎరువులు వాడకం వలన భూమిలో పోషకాలు పెరుగుతాయని, దిగుబడులు పొందడానికి అవకాశం ఉంటుందని వివరించారు. అగ్రనమి డాక్టర్ హుస్సేన్ ,ఇన్‌చార్జి డాక్టర్ సతీశ్ కుమార్, డాక్టర్ త్రివేణి, ఎస్టీ సెల్ ఇన్‌చార్జి తదితరులు పాల్గొన్నారు. 2024- 25 ఏడాది ఎస్సీ ఎస్టీ ప్రణాళిక సంఘం ద్వారా ఈ నిధులు కేటాయించాలని ఆయన సూచించారు.

ముదిరాజ్‌లపై కాంగ్రెస్ చిన్నచూపు

సమావేశంలో మాట్లాడుతున్న మల్లేశం ముదిరాజ్

ఖైరతాబాద్, మే 15 : ముదిరాజ్ సామాజిక వర్గాన్ని కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు చిన్నచూపు చూస్తున్నారని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం ముదిరాజ్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్ కబ్‌లో గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ ముదిరాజ్ పై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్, ఆ పార్టీ ప్రజా ప్రతినిధి జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలు విచారకరమన్నారు. విమర్శలు విధానపరంగా ఉండాలి కాని, కులం, వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడడం దివాలాకోరు రాజకీయమన్నారు. తక్షణమే ఆ నేతలు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యేలు మంత్రి పదవులు కేటాయించి సముచితస్థానం కల్పించారని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ లిమిటెడ్ కు రూ. 1000 కోట్ల నిధులు కేటాయించాల్సి ఉండగా కేవలం రూ. 50 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారన్నారు. ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం లోను అన్యాయం చేశారన్నారు. పైగా ముదిరాజ్ కులాన్ని అవమానించే విధంగా మాట్లాడుతున్నారని, తమ వ్యాఖ్యలను ఉపసంహరించుకోకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు ఈ సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్, యువజన అధ్యక్షుడు పండుగ బాలు, ఎన్నారై కన్వీనర్ శానబోయిన రాజకుమార్, మత్స్య శాఖ మాజీ అధ్యక్షుడు పోలు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

శంషాబాద్ రూరల్, మే 15 : ఇటుకబట్టిలో పని చేసే కార్మికుడు ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన గురువారం శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఒడిశాకు చెందిన భీమ్ మాఝీ(38) అతడి భార్య, తల్లితో కలిసి 5సంవత్సరాల నుంచి శంషాబాద్ మండలంలోని సుల్తాన్‌పల్లి గ్రామంలో ఉన్న వప్రం అనే వ్యక్తి ఇటుకబట్టిల వద్ద కూలీ పనులు చేస్తు జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 14న అతడి భార్య మమత, తల్లి ఇద్దరు కుటుంబ విషయంలో గొడవపడ్డారు. విషయం మనసులో పెట్టుకున్న భీమ్ మాఝీ గురువారం ఉదయం వారు ఉంటున్న గదిలో టవల్‌తో ఉరివేసుకొని మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు సం ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పో స్టుమార్టం నిమిత్తం నగరంలోని ఉస్మానియా దవా ఖానకు తరలించారు. భార్య మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బైక్ ను ఢీకొన్న డీసీఎం

వెంగళరావునగర్, మే 15 : అతివేగం.. అజాగ్రత్తగా దూసుకొచ్చిన డీసీఎం అదుపుతప్పి బైక్ ను ఢీకొనడంతో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన ఎస్.ఆర్.నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం కూకట్ పల్లి బాలాజీనగర్ కు చెందిన బాబురావు బైక్ పై అమీర్ పేట్ కు బయలుదేరారు. సనత్ నగర్ ఈఎస్ఐ దవాఖాన వద్దకు రాగానే ..వెనుక నుంచి దూసుకొచ్చిన డీసీఎం అతివేగంతో బైక్ ను ఢీకొంది. ఈ ప్రమాదంలో బాబురావుకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స కోసం దవాఖానకు తరలించారు. బాబురావు కుమారుడు ప్రభు దాసు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఆర్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రికవరీ ఏజెంట్‌పైకి కుక్కను వదిలిన యజమాని

వెంగళరావునగర్, మే 15 : లోన్ రికవరీ కోసం వచ్చిన ఏజెంట్‌పైకి ఇంటి యజమాని కుక్కను ఉసిగొల్పాడు. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. ఆర్‌బీఎల్ బ్యాంకుకు జవహర్‌నగర్‌కు చెందిన నందివర్ధన్‌రావు రూ. 2 లక్షల వరకు క్రెడిట్ కార్డు బకాయిలు ఉన్నాడు. గురువారం అమీర్‌పేట్ నుంచి బ్యాంక్ రికవరీ ఏజెంట్ సత్యనారాయణ (38) నందివర్ధన్ ఇంటికెళ్లాడు. అయితే బాలుడు లేడని చెప్పడంతో కిందకు దిగి వెళ్లపోతున్నాడు. అతని వెనుక నుంచి నందివర్ధన్ రావు తన పెంపుడు కుక్కను ఉసిగొల్పి ఒక్కసారిగా అతనిపైకి వదిలాడు. దీంతో సత్యనారాయణ నందివర్ధన్ రావును కొట్టాడు. సత్యనారాయణపై కుక్క కూడా దాడి చేసి తీవ్రంగా గాయపర్చింది. అక్కడి నుంచి బాధితుడు తప్పించుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పీహెచ్‌సీలో సీ-వై టీబీ పరీక్షలు

పరీక్షలు ప్రారంభించిన రంగారెడ్డి జిల్లా డిస్ట్రిక్ట్ టీబీ ఆఫీసర్ డాక్టర్ పాపారావు

మైలార్‌దేవ్‌పల్లి, మే 15: మైలార్‌దేవ్‌పల్లి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో సీ–వై టీబీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా డిస్టిక్ట్ టీబీ ఆఫీసర్ డాక్టర్ పాపారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో టీబీ వ్యాధి ఉందా లేదా అనేది ముందుగానే గుర్తించేందుకు సీ–వై టీబీ లాంటి కొత్త సాంకేతికత ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా రాజేంద్రనగర్ టీబీ యూనిట్‌గా ఈ సేవలు ప్రారంభించడం ద్వారా ప్రజలకు మరింత ముందుగానే చికిత్స అందించవచ్చునన్నారు. టీబీ మందులు వాడినవారు, డయాబెటిస్ ఉన్నవారు, బీడీ, సిగరేట్లు తాగే వారు వంటి అధిక ప్రమాదానికి గురైన వారు సీ–వై టీబీ ద్వారా టెస్ట్ చేయించుకొని జాగ్రత్తలు తీసుకోవచ్చునని సూచించారు. డాక్టర్ చేతన్ చంద్రకళ, కోఆర్డినేటగర్ రోజారాణి, టీబీ సూపర్‌వైజర్ నరేశ్‌కుమార్, రహీం, ఏఎన్ఎంలుపాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

జూబ్లీహిల్స్,మే 15: యూసుఫ్ గూడ సర్కిల్ లో రోడ్లపై ఆక్రమణలకు జీ హెచ్ ఎం సీ టౌన్ ప్లానింగ్ అధికారులు చెక్ పెడుతున్నారు. గురువారం వెంగళరావు నగర్ డివిజన్ మధురా నగర్ లో రోడ్ల విస్తరణ కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా 19 వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా ఆదేశాల మేరకు రోడ్లకు టౌన్ ప్లానింగ్ ఏ సీ పీ ప్రసీద సిబ్బంది తో కలిసి రోడ్లకు ఇరువైపులా ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా ఏ సీ పీ ప్రసీద మాట్లాడుతూ.. రోడ్ల పై ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రోడ్లపై ఏర్పాటు చేసిన వ్యాపారాలు స్వచ్ఛందం గా తొలగించు కో వాలన్నారు.

అంబేద్కర్‌నగర్‌లో ఆక్రమణల తొలగింపు

ప్రభుత్వ స్థలంలో ఆక్రమణలు తొలగిస్తున్న రెవెన్యూ సిబ్బంది

బంజారాహిల్స్,మే 15: జూబ్లీహిల్స్ డివిజన్ పద్మాలయ అంబేద్కర్‌నగర్ బస్తీని అనుకుని ప్రభుత్వ స్థలంలో వెలిసిన అక్రమ నిర్మాణాలను షేక్‌పేట మండల రెవెన్యూ సిబ్బంది కూల్చివేశారు. షేక్‌పేట మండల పరిధిలోని సర్వే నెంబర్ 403లోకి వచ్చే జూబ్లీహిల్స్ రోడ్ నెం 78లోని పద్మాలయ అంబేద్కర్‌నగర్‌లో ప్రభుత్వ పాఠశాల కింది భాగంలో ఖాళీ ప్రభుత్వ స్థలంలో బస